విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 15, అక్టోబరు 2024

హరిజనోద్యమ నాయకుడు ఐదుకల్లు

సీపీఐ వ్యవస్థాపకులు ఐదుకల్లు సదాశివన్ 36వ వర్ధంతి సభలో వక్తలు

విశాలాంధ్ర-అనంతపురం: స్వాతంత్ర సమరయోధులు, కమ్యూనిస్టు సీపీఐ వ్యవస్థాపకులు ఐదుకల్లు సదాశివన్ 36వ వర్ధంతి సభ అనంతపురం సోమవారం సిపిఐ నగర్ సమితి ఆధ్వర్యంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, మాజీ విద్యార్థి నాయకులు ప్రముఖ న్యాయవాదులు సదాశివన్ తనయుడు ఐదుకల్లు రవీంద్ర,వికే రంగారెడ్డిలు హాజ రయ్యారు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ... జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో అనితర సాధ్యమైన కృషి చేసిన గొప్ప యోధుడు ఐదుకల్లు సదాశివన్ స్వాతంత్ర సమర యోధుడుగాను, హరిజనోధ్యను నాయకుడిగాను, ప్రజాసేవకుడిగాను, కమ్యూనిస్టుగాను సదాశివన్ సేవలు ఉన్నంత కాలం నిలిచిపోతారనీ..1912 డిసెంబరు 29వ తేదీన అప్పటి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలోని బళ్ళారి జిల్లాలో ఉన్న రాయదుర్గంలో చెన్నప్ప, సజ్జమ్మ దంపతులకు జన్మించారన్నారు. చిన్న వయసులోనే జాతీయోధ్యమానికి అంకితమయ్యారు అన్నారు. ఈ క్రమంలో కఠోరమైన. జైలుశిక్షను అతిచిన్న వయసులోనే అనుభవించారు. కిరాణా అంగడిలో గుమస్తాగా పనిచేస్తూ జాతీయోధ్యమానికి స్ఫూర్తి కలుగజేయడం ఆ మహావ్యక్తికి సాధ్యమైంది.హరిజనులు అంటరాని వారిగా సమాజానికి దూరంగా వుంచుతున్న వ్యవస్థపై తిరగబడడమే కాక వారి పిల్లల భవిష్యత్ కోసం ఎర్రమల కొండప్ప లాంటి వారితో కలసి అగ్రకుల పెత్తందారుల ప్రాధాన్యాన్ని తగ్గించకుండా దళిత, బడుగు బలహీన వర్గాలను సమాజాభివృద్ధిలో భాగస్వాములను చేయడం సాధ్యంకాదని ఆయన భావించి అనేక ఉద్యమాలను నిర్మించారు. "నేషనల్ కాలేజ్ లో చదివే రోజుల్లో వర్గ సంఘాల మాట గట్టిగా వినబడుతోంది. వర్గ సంఘాలలో ఆయా ప్రజల్ని సంఘటిత పరచడం ద్వారా జాతీయోధ్యమం బలపడుతుందని, సాతంత్ర్యం సంపాదించగలమని అతివాదులంతా నాదిస్తున్నారు. ప్రమాదకరమైనపోకటలంటున్నారు. మితవాదులు, నా భావాలు ఆనాడు రాజకీయాలవైపు మొగ్గుచూపాయి. రైతు యాత్రలు నడిపాను. రైతు హక్కులకై ఆందోళన చేశాను నేషనల్ ఫ్రంట్, న్యూఏజ్ పత్రికలు, మార్క్సిస్టు గ్రంథాలు, చదివేకొద్దీ చిన్నవాటి నుండి ఏ మార్గం కొరకు తహతహలాబానో ఆ మార్గాన్ని వివిధ భాషలు, పాండిత్యము, సత్యాగ్రము, జైలు, స్కూల్లు ఇవేవీ సరిగా చూపంచని మార్గాన్ని మార్చి చూపించింది" అని తొలిరోజుల్లో తాను కమ్యూనిస్టు పార్టీవైపు వడిచిన విధానాన్ని సదాశివన్ చెప్పు కున్నారు. పాముదుర్తి రెడ్లు, కౌకుంట్ల కేతన్న, కొస కొండ్ల గోవిందప్పలకు వ్యతిరేకంగా పోరాటాలు చేపట్టార న్నారు. పుచ్చలపల్లి సుందరయ్య నేతృత్వంలో 23.12. 1942లో ఏర్పడిన జిల్లా కమ్యూనిస్టు పార్టీ మొదటి శాఖలో సభ్యుడిగా చేరారనీ.రాజకీయ తరగతులు నిర్వహించడం లోనూ, జిల్లా వ్యాప్తంగా పార్టీని విస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషించారనీ. ఒంటిపై ఒకజత, సంచిలో మరో అత బట్టలతో నెలలపాటు జిల్లాలో నలుదిక్కులా వున్న గ్రామాల్లో పర్యటించి రైతులతో పరిచయాలు పెట్టుకున్నారు. చాలా దగ్గరగా వారి జీవితాలను, వారి కష్టసుఖాలను పరిశీలించారు అన్నారు. దారిద్ర్యం, అసమానత్వం, కులప్రభావం, అవిద్య, ఆపరిశుభ్రత యిలా అనేకమైన సమస్యలు వారిని చుట్టుముట్టాయి. రైతాంగ విద్యాలయ బోధన ఆయనలో రైతాంగ ఉద్యమంపట్ల ఆసక్తిని పెంచింది. జిల్లా రాజకీయాలలో రాజకీయ శిక్షణా తరగతుల సంప్రదాయాన్ని ప్రవేశపెట్టింది సదాశివన్ అనీ. ఆచార్య రంగా, రైతాంగా సోషలిస్టు పార్టీ, యువజన సంఘాల యాజమాన్యాన 1937 మే 1వ తేదీన ఒంగోలు దగ్గర కొత్తపట్నంలో ఆర్థిక, రాజకీయ వెసవి పాఠశాలకు వాలంటీరు శిక్షణ శిబిరం జరిగిందన్నారు. జిల్లానుండి సదాశివన్ ఒక్కడే హాజరైనారు. ఈ పాఠశాల అనుభవాలు జిల్లాలో రాజకీయ పాఠశాల నిర్వహణకు బాగా తోడ్పడ్డాయి అన్నారు. యువజన సంఘం తరపున స్టడీ సర్కిల్స్ పెట్టారు. 15 రోజులకో, 30 రోజులకో యువకులకు క్లాసులు నడిచేవి, సదాశివన్ తోపాటు శ్రీరాములరెడ్డి, కె.వి రామక్రిష్ణారెడ్డి తరగతులు నిర్వహించేవారు అని తెలిపారు. బెనారస్ నుండి సెలవుల్లో ఆ తరువాత కాలేజి పూర్తిగా వదిలి వచ్చిన తరువాత తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖర రెడ్డి విద్యార్థులకు తరగతులు నిర్వహించేవారు అని పేర్కొన్నారు. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం కాగానే సామ్రాజ్యవాదం కమ్యూనిస్టు పార్టీని నిషేధించింది. అనేకమంది కమ్యూనిస్టు నాయకులను, కార్యకర్తలను దేశ రక్షణ నిబంధనల క్రింద జైళ్ళలో నిర్బంధించడం జరిగిందన్నారు . అలీపురం జైలులో ఉన్నారని.నీలం రాజశేఖరరెడ్డి, తరిమెల నాగిరెడ్డి, డీడీ, వీకే ఆదినారాయణరెడ్డి వంటి వారితో కలిసి ఆయన జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనడం జరిగిందన్నారు. కృష్ణానది జలాలను కరువు పీడిత రాయలసీమకు తరలించాలని కాంగ్రెస్ నేతలు అనంత వెంకటరెడ్డి గోపాలకృష్ణతో పాటు పోరాటం చేశారు. వారి పోరాటాల ఫలితంగా ఇప్పటికీ నదీ జలాలు జిల్లాకు చేరుతున్నాయి అన్నారు. 1935లో ఇదుకల్లు గట్టు వెంకటరమణప్ప సహకారంతో బాబూ రాజేంద్రప్రసాద్ ప్రారంభించిన కేశవ విద్యానికేతన్ పేరుతో అనంతపురంలో హరిజన హాస్టల్ నిర్వహణ బాధ్యతలు స్వీకరించారు. అతను హాస్టల్‌లోని పిల్లలకు అందించడానికి గ్రామాలకు వెళ్లి ఆహార సేకరణ డ్రైవ్‌ను నిర్వహించేవాడు, మొక్కజొన్న మరియు జొన్నలను సేకరించాడు. ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఈ హాస్టల్ విద్యార్థి. హరిజన పిల్లలకు వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత గురించి నేర్పడానికి, ఐదుకల్లు సదాశివన్ వారి ఇళ్లను సందర్శించి, వారి వీధులను ఊడ్చి, స్నానాల గురించి అవగాహన కల్పించేవారు. కమ్యూనిస్టు నేతగా హరిజనులకు ఇళ్లు, భూమి వంటి సౌకర్యాలు కల్పించారు. వారి కోసం అనంతపురంలోని రాణినగర్, ఫెర్రర్‌నగర్ ప్రాంతాలను ఏర్పాటు చేశాడనీ. ఐదు సదా శివన్ రాష్ట్ర శాసన మండలి సభ్యునిగా పనిచేసినా సాదాసీదా జీవితం గడిపి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. నేటి యువ కమ్యూనిస్టుల సదాశివ, జీవితచరిత్ర ఆదర్శంగా తీసుకొని శ్రమించాలని ఆయన ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సి పి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య,నగర సహాయ కార్యదర్శి రమణ అలిపిర, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు నారాయణస్వామి,సుందర్ రాజ్, చాంద్ భాషా,శ్రీనివాస్,జయలక్ష్మి, రాజు, నవయుగ కాలనీ శాఖ కార్యదర్శి రాజు, నగప్ప ఏఐవైఎఫ్ అధ్యక్షుడు శ్రీనివాస్,సురేంద్ర, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఉమామహేశ్వర,జిల్లా ఉపాధ్యక్షులు వంశీ,తదితరులు పాల్గొన్నారు.

పంటల భీమా..నష్ట పరిహారం రైతులకు చెల్లించాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు: గత ఖరీఫ్‌లో పంటల సాగు చేసి నష్ట పోయిన రైతాంగానికి ప్రభుత్వం ఇంతవరకు పంటల బీమా విడుదల చేయలేదని, పంట నష్ట పరిహారం కొందరికి మాత్రమే అందించి మరి కొంతమందికి అందివ్వలేదని, తక్షణమే వీటిని అందజేసి రైతులను ఆదుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీపీఐ కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ డిమాండ్ చేశారు. ప్రతి ఏటా ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో పంటల భీమా విడుదల చేసేవారని ఇప్పటివరకు రైతుకు భీమాపై ధీమా లేదని వాపోతున్నారని పేర్కొన్నారు. పంట నష్ట పరిహారంలో గత ప్రభు త్వ హయంలో చాలామంది రైతులు అన్యాయం జరిగిందని, పంట వేసి నష్టపోయిన రైతులకు కూడా జాబితాలో చోటు లేకుండా చేశారని విమర్శించారు. నష్టపరిహారము విషయంలో బ్యాంక్ అకౌంట్లు సరిపోలక అకౌంట్లో లోకి జమ చేసి మరికొంతమందికి ఇంతవరకు అందలేదని తక్షణమే రైతులందరికీ పంటల భీమా నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి రామాంజనేయులు, గోపాల్ నాయక్, తోలిసే నాయక్, వెంకటేష్ నాయక్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కొండపై చిరుత సంచారం భయాందోళనలో ప్రజలు

విశాలాంధ్ర-వజ్రకరూరు: ఉరవకొండ నియోజకవర్గం జరట్ల రాంపురం రామలింగేశ్వర స్వామి దేవాలయ సమీపంలో ఉన్న కొండపై చిరుత సంచారం కలకలం సృష్టించింది. చిరుత పులి సంచారంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. మూడు రోజులుగా చిరుత ఈ ప్రాంతంలో సంచరిస్తుందని అటవీ శాఖ అధికారులు దృష్టి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లినప్పటికీ అధికారులు ఇప్పటివరకు స్పందించడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి చిరుత పులిని బంధించి అటవీ ప్రాంతంలో వదలాలని తెలిపారు.

పప్పు సెనగ పంపిణీ

విశాలాంధ్ర-కణేకల్లు: మాల్యం సచివాలయంలో రైతులకు 150 క్వింటాళ్ల పప్పుసెనగ విత్తనం సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు శరభన్న గౌడ, కురుబ వంద్ర నాగరాజు, వేము రెడ్డి, హరి, నాగేంద్ర, శర్మాస్, సచివాలయం సిబ్బంది చేతుల మీదుగా పంపిణీ చేపట్టారు. శరబన్నగౌడ మాట్లాడుతూ పప్పుసెనగ రైతులను ఆదు కోవాలన్న ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం సచివాలయాల్లో పప్పుసెనగ విత్తనం అవసరమున్న రైతుల పేర్లను నమోదు చేసుకొని సరైన సమయానికి పంపిణీ చేయడం జరిగిందన్నారు.

వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్లో జెఎన్టియుకు 23వ ర్యాంక్..



విశాలాంధ్ర-జెఎన్టియుఏ: టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్, వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్- 2025 లో జేఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయం 801 -1000 ర్యాంక్ బ్యాండ్ దక్కించుకొన్నది.ఇండియాలోని విశ్వవిద్యాలయములలో 23వ ర్యాంకు సాధించిందని ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శనరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ బోధన, పరిశోధత్వక విద్య ప్రమాణాలు, పరిశ్రమలతో అనుసంధానం, అంతర్జాతీయ దృక్పథం అన్న విషయాలు పరిగణలోనికి తీసుకొని ఈ ర్యాంకు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ ర్యాంకు రావడానికి కృషి చేసిన అధ్యాపకులు, భోధనేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు. జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం వర్సిటీకి అంతర్జాతీయ స్థాయిలో ఈ ర్యాంకు కైవసం చేసుకోవడం పట్ల సంతోషంగా ఉందని, అందరి కృషి వల్లే ఇది సాధ్యమైనదని రిజిస్ట్రార్ ఆచార్య యస్. కృష్ణయ్యసిబ్బందికి అభినందనలు తెలిపారు. అత్యున్నత ప్రమాణాలకు నిలయంగా.. ఉజ్వల భవిత,ఉపాధి కల్పనకు ఆదర్శంగా నిలుస్తూ.. భావితరాల ప్రగతికి నిరంతరం కృషి చేస్తూ ఉంటామన్నారు.

మండల విద్యాధికారికి ఘన సన్మానం



విశాలాంధ్ర-కూడేరు: కూడేరు మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ గౌస్‌ను, సెకండ్ ఎంఈఓకృష్ణసాయిని సోమవారం కూడేరు మండల విద్యాశాఖ కార్యాలయంలో యుటీఎఫ్ జిల్లా, మండల శాఖ సభ్యులు పులహారాలు, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలు, సెప్టెంబర్ నెల జీతాలు, యూనియన్ కో-ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్దన్న, చంద్రమోహన్, వెంకటప్ప, సంపత్, చంద్రశేఖర్, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత తొలగింపు పనులు వేగవంతంగా పూర్తి చేయండి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: వర్షాల నేపథ్యంలో పూడికతీత తొలగింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. నగరంలోనిశాంతినర్సింగ్ హెూమ్, సోమనాథ్ నగర్, రజక్ నగర్, సాయి నగర్,అశోక్ నగర్ ప్రాంతాల్లో జరుగుతున్న పూడికతీత పనులు మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కోగటం విజయ భాస్కర్‌రెడ్డిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో 2,3 రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశమున్న నేపథ్యంలో నగరంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని వంకలు,కాలువల్లో పూడికతీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వంక పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అవసరమైతే ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైఫుల్లాబేగ్, రహంతుల్లా, ఈఈలు షాకిర్ హుస్సేన్, రాధాకృష్ణ, వైసీపీ నాయకులు రామచంద్ర, అరవింద్, రమేష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

16న అంగన్వాడీ ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లాలో ఖాళీ ఏర్పడిన మినీ వర్కర్లతో పాటు ఆయా పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 16 నుంచి రెవెన్యూ డివిజన్ల వారీగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి తెలిపారు.సోమవారం ఉరవకొండలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ 16న అనంతపురం రెవెన్యూ డివిజన్, 17న కళ్యాణదుర్గం, 18న గుంతకల్లు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా రెవిన్యూ డివిజన్ కేంద్రాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వివరించారు. అభ్యర్థులకు ఇది వరకే కాల్ లెటర్లు పంపడం జరిగిందన్నారు. ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతోపై తేదీల్లో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆమె సూచించారు.

పరిసరాల పరిశుభ్రత తో ఆరోగ్య భద్రత



విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలం లోని బందూరు గ్రామం లో ఎంపీపీ స్కూల్ విద్యార్థులతో సోమవారం పరిసరాలు శుభ్రతతోనే ఆరోగ్య భద్రతపై ర్యాలీనీ వైద్య సిబ్బంది నిర్వహించారు. వాతావరణం మార్పు వల్ల వచ్చే జలుబు దగ్గు మరియు దోమలు కుట్టుటవళ్ళ వచ్చే మలేరియా, డెంగీ, చీకున్ గున్య వంటి జ్వరాలు రాకుండా మురికి నీటి కుంటలు పూడ్చి నీళ్ళు నిల్వకుండా ఉంచుకోవాలని, దోమతెరలు వాడకం, సాయంత్రంపూట వేపాకు పొగ వేసుకోవాలని, రాబోయే రెండు మూడు రోజులు వర్షాలు ఎక్కువగా ఉంటాయాని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నీళ్ల కాంచి చల్లార్చి తాగాలన్నారు. అటెండ్ హెచ్ఎం వసంతమ్మ, ఉపాధ్యాయుడు అశోక్, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, అంగన్వాడీ కార్యకర్త వనజాక్షి పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రు.22,48,779 లు

విశాలాంధ్ర-ఆత్మకూరు: పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం 9 గంటలకు దేవస్థానంలో హుండీల లెక్కింపు నిర్వహించారు. రూ.22,48,779 సమకూరింది. 6 నెలల తర్వాత హుండీలు లెక్కింపగా ఈఆదాయం వచ్చిందని ఈవోబీ బాబు తెలిపారు. దేవదాయ శాఖ తనిఖీ అధికారి ఎం.వన్నూరుస్వామి, ఆలయ కార్యనిర్వహణాధికారి బి.బాబు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ఆలయ అర్చకులు, సిబ్బందిబీశ్రీ భ్రమరాంబికా సేవా సమితి బృందం వారు పాల్గొన్నారు.

ఏటీఎం చోరీకి విఫలయత్నం

విశాలాంధ్ర-శింగనమల: నార్పల మండల కేంద్రంలోని కూతలేరు బ్రిడ్జి దగ్గర ఉన్న ఎస్‌బిఐ ఏటీఎంను ఆదివారం రాత్రి ఆకతాయిలు పగలగొట్టారు. అయితే చోరీకి గురి కాలేదని,సీఐ కౌలుట్లయ్య పగలగొట్టిన ఏటీఎం దగ్గరికి చేరుకొని ఘటనాస్థలాన్ని పరిశీలించారు.సీఐ మాట్లాడుతూ ఇదిఆకతాయిల పని అయి ఉంటుందని పోలీసులు నిత్యం రాత్రిపూట గస్తీ నిర్వహిస్తున్నారని, ఏటీఎంలోని డబ్బు చోరీ జరుగలేదని ఏటీఎంలోని మొత్తం డబ్బులు ఉన్నాయని..ఎవరైనా అనుమానంగా కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

ఎంబీబీస్ విద్యార్థుల ఓరియెంటేషన్ కార్యక్రమం

విశాలాంధ్ర-అనంతపురం: ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురము నందు సోమవారం 2024-25 బ్యాచ్ కు చెందిన నూతన ఎంబీబీస్ విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రొగ్రామ్ శుశృత హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ఔన్నత్యం, అధ్యాపకుల పరిచయం, హాస్టల్ యొక్క వసతులు, నియమ నిబంధనలు వివరించడం జరిగింది. అలాగే విద్యార్థులకు క్రమశిక్షణ గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వైద్యకళాశాల అదనపు వైద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డా.ఎస్.మాణిక్యరావు, వైస్ ప్రిన్సిపల్స్ డా. ఎస్.షారోన్ సోనియా, డా.నవీన్ కుమార్, డా. షంషాద్ బేగం, డా.మధు, డా.చలపతి మరియు డా.శ్యామ్‌ప్రసాద్, డా.పద్మశ్రావణి, ఆయా శాఖలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర-గుత్తి: మున్సిపాలిటీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రానున్న మూడు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని,ఏదైనా సమస్య తలెత్తితే 91009 86902, 91009 86895 నంబర్లకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. అలాగే లోతట్టు ప్రాంతాల వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే మున్సిపల్ అధికారులను సంప్రదించాలని 24 గంటలు అందుబాటులో ఉంటామన్నారు.లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇబ్బందులున్న వారి సౌకర్యార్థం కోట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కర్నూలు రోడ్‌లోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, గుత్తి ఆర్ఎస్‌లోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 77 వినతులు



విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా పోలీసు కార్యాలయం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (పిజిఆర్ఎస్)లో జిల్లా ఎస్పీ పి.జగదీష్ 77 పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలు త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలల నుండీ ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు.కుటుంబ కలహాలు, భార్యాభర్తల గొడవలు, రస్తా వివాదాలు, వంటి ఫిర్యాదులు స్వీకరించారు.

రాయితీ విత్తనాలు రైతుల సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రైతులకు అందజేస్తున్న పప్పు శనగవిత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శుభకర్ తెలిపారు. సోమవారం మండలంలోని రాకెట్ల, కౌకుంట్ల గ్రామాల్లోని రైతులకు శనగ విత్తనాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం మంచి వర్షాలు కురుస్తున్నందువల్ల సబ్సిడీ విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు కూడా సాగు చేసుకుని ఈక్రాప్ నమోదు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు భరోసానిచ్చేది ఎప్పుడు..!

సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున డిమాండ్



విశాలాంధ్ర-రాయదుర్గం అర్బన్: పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి ఎంతో అవసని అలాంటి పారిశుద్ధ్య కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వాల తీరు చాలా బాధాకరమని సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నాయకులతో కలసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లవారు జామునే 4 గంటలకే లేచి వాళ్ళయొక్క పనుల్లో నిమగ్నమై పోతున్నారన్నారు. ఇలాంటి కార్మికులకు సహాయ సహకారాలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల పనితీరు గురించి చెప్పాలంటే దేశవ్యాప్తంగా 2019 నుంచి 2023 మధ్య ప్రమాదకర పరిస్థితిలో మురికి కాలువలను, సెప్టిక్ ట్యాంకులను, శుభ్రం చేస్తూ 377 మంది చనిపోయారని, పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటించిన అన్నారు. ఆర్భాటాలకే తప్ప స్వచ్ఛభారత్ ఆచరణలో మాత్రం శూన్యం అన్నారు. స్వచ్ఛభారత్ పేరుతో ప్రచారం కోసం సఫాయి కార్మికుల కాళ్లు కడిగి నీళ్లను తలమీద చెలుకుంటే సరిపోదని,వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులు మెరుగుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.వారి వేతనాలు పెంచాలని, వారికి గౌరవం, భరోసా, భద్రత, కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు, ప్రభుత్వాలకు వారి శ్రమ వెలకట్టలేనిదని పేర్కొన్నారు. ఇలాంటి కార్మికులకు అన్ని రకాలుగా ప్రభుత్వం అదుకోవాలని కోరారు. పాలక ప్రభుత్వాలు మారినా వారికి మాత్రం న్యాయం జరగడం లేదన్నారు.2014 అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ ప్రారంభిస్తామన్నారు. అప్పటి ప్రధాని, ఇప్పటి ప్రధాని పారిశుద్ధ్య పనులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, వాడకంలో కొంతమేరకు విజయం సాధించినా, ఇంకా సాధించాల్సిన అవసరం ఉందన్నారు. స్వచ్ఛభారత్ కింద జరుగుతున్న నిర్మాణాల నాణ్యతపై పార్లమెంటరీ స్థాయి సంఘం ఈ మధ్యనే అసంతృప్తి వ్యక్తపరిచిందన్నారు.ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి స్వచ్ఛభారత్ ఆశయాలను నూరు శాతం అమలు చేయాలని ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులను అన్ని రకాలుగా ప్రభుత్వం చేయూతనిచ్చి ఆదుకోవాలని సూచించారు.కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఔట్ సోర్సింగ్ కార్మికులను కాంట్రాక్టు పద్ధతిలో కొనసాగించాలని, తదితర డిమాండ్‌ను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఎం. తిప్పేస్వామి, పట్టణ సహాయ కార్యదర్శి దుర్గన్న, పట్టణ కార్యదర్శి కోటేష్, రైతు సంఘం సహాయ కార్యదర్శి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు బకాయి పడ్డ ఈపీఎఫ్ వెంటనే చెల్లించాలి

ఇంజనీరింగ్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలి...ఏఐటీయూసీ డిమాండ్



విశాలాంధ్ర-అనంతపురం: మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న పారశుద్ధ్య కార్మికులతో పాటు ఇంజనీరింగ్ కార్మికులకు కూడా సమానహక్కులు కల్పించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్ డిమాండ్ చేశారు.ఇంజనీరింగ్ కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని సోమవారం అనంతపురము నగర పాలక సంస్థ లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో ఇంజ నీరింగ్ కార్మికులు పదుల సంవత్సరాల నుండి పనిచేస్తున్నా పోయిన ప్రభుత్వం ఇంనీరింగ్ కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు,2019 వరకూ మున్సిపల్ కార్మికులకు వేతనాలు సమానంగా ఇచ్చినా వైసిపి ప్రభుత్వం విభజించు పాలించు అనే దోరనిలో పారశుద్ధ్య కార్మికులకు 21 వేల వేతనం ఇంజనీరింగ్ కార్మికులకు 15 వేల వేతనం ఇస్తూ అవుట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా పేర్కొంటూ సంక్షేమ పూర్తిగా నిలివేసి అన్యాయం చేసిందన్నారు. ఇంజ నీరింగ్ కార్మికులకు వితంతు, వికలాంగుల ఫింఛన్లు కూడా నిలిపివేశారన్నారు. నగర పాలక సంస్థలో పని చేస్తున్న 309 మంది ఇంజనీరింగ్ కార్మికులకు 2011సం..లో సంబంధించిన 9 నెలల పీఫ్ సొమ్ము 48 లక్షలు ఈపీఎఫ్ కార్యాలయానికి జమ చేసినా మున్సిపల్ అధికారులు కార్మికుల వివరాలు ఇవ్వడం లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారన్నారు,కార్మికుల ఖాతాలకు జమ చేయించక పోవడం సరైందికాదన్నారు,ఈ సమస్యలపై ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)గా దశలవారి ఆందోళనకు పిలుపునిస్తామన్నారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు చిరంజీవి, జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు,సమితి సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక మాఫియాను అరికట్టండి

విశాలాంధ్ర-తాడిపత్రి: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య ఆధ్వర్యంలో అక్రమ ఇసుక మాఫియాను అరికట్టాలని,నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.అనంతరం తహసీల్దార్ రజాక్ వలికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా రంగయ్య మాట్లాడుతూ పట్టణం ప్రక్కనే ప్రవహిస్తున్న పెన్నానది పారివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మాఫియాను అరికట్టకపోతే భూగర్భ జలాలు అడుగంటిపోయి ప్రజలకు తాగడానికి నీరు, రజకులకు మురికి బట్టల అరివేసుకోవడానికి స్థలము లేకుండా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని వాపోయారు. అలాగే పేద ప్రజలకు ప్రభుత్వం మూడు సెంట్లు స్థలం ఇచ్చి గృహ నిర్మాణ వసతి కల్పించాలని, లేకపోతే ఈ సమస్యపై కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలిపారు.ఈకార్యక్రమంలో సీపీఐ పెద్ద పప్పూరు మండలం నాయకులు పురుషోత్తం, రామేశ్వర రెడ్డి నియోజకవర్గ రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి, సురేష్, సీపీఐ మండల కార్యదర్శి నాగరంగయ్య, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి. రామాంజనేయులు, లింగమయ్య, గంగావతి పాల్గొన్నారు.

సయ్యద్‌షా అంగారవలి సాహెబ్ ఉరుసు పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: రాయల సీమ ప్రాంతంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్‌షా అల్లావలి సాహెబ్ 20వ ఉరుసు మహెూత్సవంలో పాల్గొనాలని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఈ ఉరుసు మహెూత్సవానికి సంబంధించిన పోస్టర్లను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆవిష్కరించారు. కర్నూలు జిల్లాలోని సయ్యద్ షా అల్లావలి సాహెబ్ దర్గాకు సంబంధించిన నిర్వాహకులు ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిశారు. ఈ ఉరుసు మహెూత్సవానికి ప్రత్యేకంగా ఎమ్మెల్యేని ఆహ్వానించారు. అనంతరం అందుకు సంబంధించిన పోస్టర్లను కూడా ఆయన చేత ఆవిష్కరించారు. ఈనెల 30వ తేదీన జెండానిషానితో వేడుకలు ప్రారంభమవుతాయని... 31వ తేదీన గంధం మహెూత్సవం ఉంటుందన్నారు. నవంబర్ ఒకటవ తేదీన శుక్రవారం రాత్రి 9-00 గం.లకు 'గొప్ప ఖవాలి, తెలుగు పాటల కచేరి ఉంటుందన్నారు. చివరి రోజైన రెండవ తేదీన జియారత్ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. కర్నూలు జిల్లా ఆలూరు సమీపంలోని హులిగొండ మండలం గట్టుమల్లయ్య కొండ దగ్గర వెలసిన సయ్యద్ షా అల్లావలి సాహెబ్ క్షేత్రం ఎంతో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమని అన్నారు. నిత్యం వేలాది మంది భక్తులు ఇక్కడ స్వామివారిని దర్శించుకుంటారన్నారు. ఈఉరుసు మహెూత్సవంలో పాల్గొనాలని ఆ స్వామి వారి కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ బలిజ సంఘ యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిడిపి నాయకులు ప్రభాకర్, గురుమూర్తి, భాష, వలి, సుదర్శన్, వినోద్, రేవంత్, దినేష్, చంటి ఉరుసు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 15, అక్టోబరు 2024

విద్యుత్ ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు విద్యుత్ ఏఈ వెంకటేష్ నాయక్‌పై ఎమ్మెల్యే పల్లె సింధూర ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లె పండుగ వారోత్సవాల్లో ఎమ్మెల్యే సోమవారం కొత్త చెరువులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో స్థానికులువిద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. గతంలో కూడా ఎమ్మెల్యేకి విద్యుత్‌పై ఫిర్యాదులు రావడంతో అక్కడి నుంచే విద్యుత్ ఏఈకి ఫోన్ చేస్తే స్పందించ లేదని ఎమ్మెల్యే మండిపడ్డారు. చాలాసార్లు తన ఫోన్ ద్వారా విద్యుత్ శాఖ ఏఈ కి ఎన్నో సార్లు ఫోన్ చేస్తే స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఫోన్ చేసినా తిరిగి కాల్ చేయలేదని, మీ నుంచి స్పందన లేదని చెప్పారు. ఇదే కొత్త చెరువు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో కూడా స్థానిక ప్రజాప్రతినిధులు విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేశారని, అప్పుడు తానే స్వయంగా ఏఈని పిలిచి పది రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలని చెప్పినప్పటికీ ఇంతవరకు పట్టించుకోలేదని హెచ్చరించారు. ప్రజలు ఎమ్మెల్యే కి సమస్యలను విన్నవిస్తే దానికి విద్యుత్ అధికారులు పరిష్కారం చూపకపోవడం పై ఎమ్మెల్యే పల్లె సింధూర తీవ్రంగా మందలించారు. ప్రజల నుంచి అనేకసార్లు విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు వస్తె కనీసం స్పందనలేదని ఫైర్ అయ్యారు. పద్ధతి మార్చుకొని ప్రజల కోసం పనిచేయాలని విద్యుత్ అధికారులను హెచ్చరించారు. మళ్లీ ఇలాంటివి పునరావృతం అయితే మీపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అనంతరం రూ.3.30 కోట్లతో మంజూరైన అభివృద్ధి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.

అధికారంలో ఉంటేనే అధికారులను కలవడానికి అనుమతులా..!

అత్యాచార కేసులో నిందితులను వెంటనే శిక్షించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: అధికారులను కలవాలంటే అధికారం ఉండాలని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్, మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులుని కలిసి వినతిపత్రంఅందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులను కలవడానికి వెళితే పోలీసులు వెనక్కిపంపించడం బాధాకరమన్నారు.హిందూపురం నియోజకవర్గం లో విజయదశమి రోజు సామూహిత అత్యాచారం జరగడం బాధాకరమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని రాజకీయ పార్టీలకు అనుమతులు ఇచ్చారన్నారు. బాధితులను కలవడానికి మహిళలమైన మేము వెళితే అనుమతులు ఇవ్వకపోవడం వెనక ఆంతర్యం చెప్పాలన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ఇంతవరకు హిందూపురం వచ్చి బాధితులను పరామర్శించిన పాపాన పోలేదన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ మహిళలకు ఏమైనా జరిగితే క్షణంలో అక్కడ ఉంటానని చెప్తాడు కానీ, మూడు రోజులు జరిగిన ఇంత వరకు కనపడలేదన్నారు. నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో బాలకృష్ణ సమాధానం చెప్పాలన్నారు. జగన్మోహన్‌రెడ్డి దిశ యాప్ ఏర్పాటు చేసి క్షణాల్లో నిందితులను పట్టుకునే వాళ్ళు అన్నారు. దిశ యాప్ మహిళలకు రక్షణ కవచంలో ఉంటుందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో గ్యాంబ్లింగ్ అధికంగా జరుగుతోందని పోలీసులు వెంటనే అరికట్టాలన్నారు. గ్యాంబ్లింగ్ జరగడం వల్లే అత్యాచారాలు చేరడానికి కారణమన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక, మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబులపతి,పట్టణకన్వీనర్ రంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అనాధ ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-ధర్మవరం: గుడ్లూరు గ్రామంలోని అనాధాశ్రమంలో పట్టణానికి చెందిన రఘునాథ్, భార్య నాగరత్న దంపతులతో పాటు హైదరాబాద్ అగ్నిమాపక శాఖాధికారి వెంకట నాగేంద్ర, భార్య లావణ్య దంపతులు తమ కుమారుడు వెంకట సాయి, సాత్విక్ పుట్టినరోజు సందర్భంగా అనాధాశ్రమంలో వస్త్ర దానంతో పాటు బ్రెడ్, బియ్యం, కూరగాయలు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ కుటుంబంలో జరిగే ప్రతి శుభకార్యమును ఈవిధంగా జరుపుకోవాలని మాకెంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. ప్రతి వ్యక్తి తనకున్న దానిలో మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు నిర్వహించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.

ఉపాధి హామీ పనులు గ్రామాలకు వరం లాంటివి-ఎంపీడీవో

విశాలాంధ్ర-ధర్మవరం: ఉపాధి హామీ గ్రామస్తులకు వరం లాంటిదని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని గొట్లూరు,చిగిచెర్ల, సుబ్బారావుపేట, తుమ్మల పంచాయతీల్లో పల్లె పండుగ కార్యక్రమంను వారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రూ.24 లక్షలతో ఈ ఉపాధి హామీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం నందు ముఖ్యంగా ఉపాధిహామీ నిధుల ద్వారా చేపడుతున్న పండ్లతోటల పెంపకం, సిసి రోడ్లు, గోకులాలు, ఫారం పాండ్లు, సాగునీటి కాలువల పునరుద్ధరణ, వాన నీటి సంరక్షణ కోసం ప్రభుత్వ కార్యాలయసముదాయాల్లో రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ పనులను చేపట్టి, తద్వారా గ్రామాల్లోని ప్రజల యొక్క ఆర్థిక,సామాజిక స్థితిని మెరుగు పరచడం జరుగుతుందన్నారు. పర్యావరణ వరంగా, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి, పల్లెల సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేయడం దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యమని వారు తెలిపారు. చిగిచెర్ల గ్రామంలో అక్కడ నాగలక్ష్మి పొలం నందు మామిడి మొక్కలను నాటి ఇలాంటి పనులను విరివిగా చేపట్టాలని తెలిపారు. అలాగే ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి గొట్లూరు నందు పాల్గొని, ఇక్కడ రామకృష్ణ పొలం నందు చీనీ మొక్కలను నాటారు. అలాగే పంట కాల్వ పూడిక తీయు పనిని కూడా ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఏపీవో అనిల్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పీ ఛైర్మన్ ఓపిరెడ్డి, టిఏలు- చంద్రకళ, నాగేంద్ర, భారతి, లక్ష్మినారాయణ ఎఫ్ ఏ లు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత ఉత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: కెపిటి వీధిలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఈనెల 3 నుండి 15వ తేదీ వరకు దసరా శరన్నవరాత్ర మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఆర్యవైశ్య సంఘం, ఆలయ కమిటీ, వాసవి మహిళా మండలి, ఆర్యవైశ్య యువజన సంఘం, అనుబంధల సంస్థల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఇందులో భాగంగా సోమవారం ఉదయం వసంతోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు అధ్యక్ష, కార్యదర్శులు నాగసత్య శ్రీనివాసులు, మోకా రవి, కోశాధికారి అంబటి అవినాష్, ఆర్. రెడ్డి వంశీరాం తెలిపారు. పురవీధుల్లో అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ఆర్యవైశ్య కొత్త సత్రంలో అమ్మవారికి ఉయ్యాలో సభ కార్యక్రమం నిర్వహించారు.ఆర్యవైశ్య ఎఫ్పి షాప్ డీలర్స్ సేవాదాతలుగా వ్యవహరించారు. వాసవి మహిళా మండలి వారిచే వాసవి సంగీత కీర్తన ఆలాపనలు అందరిని ఆకట్టుకున్నాయి. మంగళవారంతో కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు.

తుమ్మల మారమ్మ ఉత్సవాలు

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో వెలసిన తుమ్మల మారమ్మ దేవి నవరాత్రిలో భాగంగా చివరి రోజు సర్పంచు కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గుడిబండ పుర వీదుల గుండా అమ్మవారిని ఊరేగించారు. ఈసందర్భంగా పులిబండ పట్టణంలోని భక్తులు విశేష పూజలు నిర్వహించి అమ్మవారి మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ క్రమంలో పట్టణంలోని భక్తులు పాల్గొన్నారు.

మృతుని భార్యకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-లేపాక్షి : మండల పరిధిలోని చోళసముద్రం గ్రామానికి చెందిన ఎరుకుల బాలు భార్యకు లేపాక్షి ఆలయ కమిటి ఛైర్మన్ కరణం రమానందన్ సోమవారం సాయంత్రం రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. మృతుడు ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న ఛైర్మన్ వారి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంను అందజేసారు. అదేవిధంగా ఎస్సీ కాలనీకి చెందిన రామాంజినప్ప గత కొద్ది రోజులు క్రితం మృతి చెందారు. మృతుని భార్య అనితకు రూ.5 వేలు ఆర్థిక సహాయంను అందించారు. ఆర్థిక సహాయం అందించిన ఛైర్మన్ మృతుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో సాయం చేసి ఆదుకోవడం ప్రతి ఒక్కరూ అలవర్చుకొని సహాయ సహకారాలు అందించినప్పుడు కష్టకాలంలో ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి సాయం చేయాలని ఛైర్మన్ తెలిపారు.

ఒప్పంద అధ్యాపకులు క్రమబద్ధీకరణ కొనసాగించాలి

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఒప్పంద అధ్యాపకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒప్పంద అధ్యాపకులను పర్మినెంట్ చేస్తామని జీవో నెంబర్ 114 విడుదల చేసింది. ఈ ప్రక్రియ మొత్తం పూర్తి అయిందని, ఎన్నికల కోడ్ రావడంతో నిలిచిపోయిందని, కూటమిప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవోను అమలు చేసి ఒప్పంద అధ్యాపకులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిందని, వెంటనే క్రమబద్ధీకరణ చేపట్టాలని పసుపు రంగు రిబ్బన్లు ధరించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జై తెలుగుదేశం, జై ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు.

మద్యం టెండర్లలో దక్కించుకున్న వ్యక్తిని కిడ్నాప్

విశాలాంధ్ర-పుట్టపర్తి: మద్యం టెండర్లలో దుకాణం దక్కించుకున్న వ్యక్తిని కిడ్నాప్ చేసిన సంఘటన చోటు చేసుకుంది. సోమవారం సాయి అరమంలో మద్యం దుకాణాలకు సంబంధించి లాటరీ ద్వారా నిర్వహించడం జరిగింది. లేపాక్షి షాప్ నెంబర్ 57 ను దక్కించుకున్న రంగనాథ్ అనే వ్యక్తి డిపాజిట్ నగదు తీసుకురావడానికి వెళ్తుండగా కిడ్నాప్ జరిగింది.పుట్టపర్తి నుంచి ఆయన లేపాక్షికి వెళ్తుండగా కిడ్నాప్ ఆగంతకులు కిడ్నాప్ చేశారు. రంగనాథ్ కుటుంబ సభ్యులు సాయి ఆరామం ఎదుట ధర్నాకు దిగారు.టెండర్ దారుడు రంగనాథ్ భార్యకు ఫోన్ చేసి రూ.10 లక్షల నగదు నెలనెలా రూ.10వేలు చెల్లిస్తామని కిడ్నాప్ దారుడు చెప్పడం జరిగింది. ఇందుకు మీకు అంగీకారమేనా అంటూ బేరం సారాలు ఆడుతున్నారు.ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు వ్యతిరేకంగా రంగనాథ టెండర్ వేయడంతోనే కిడ్నాప్ చేయాల్సి వచ్చిందని ఫోన్లో కిడ్నాప్ దారుడు తెలిపారు.రంగనాథ్‌కు ఎలాంటి హాని తలపెట్టండబ్బు ఎక్కడ ఇవ్వాలో నువ్వే డిసైడ్ చేసుకోవాలంటూ ఫోన్లో దారుడు బెదిరిస్తున్నాడు.

గీత జ్ఞాన యజ్ఞం ప్రవచనాలు.. నిర్వాహకులు



విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణం లోని కళాజ్యోతిలో ఈనెల 17 నుండి 23 వరకు సాయంత్రం 6:30 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీ భగవద్గీత మూడో అధ్యాయం కర్మయోగం ప్రవచనాలు, అదే విధంగా పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఈనెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుండి 11:30 గంటల వరకు శివాపరాధ క్షమాపణ స్తోత్రం పై ప్రవచనాలు నిర్వహిస్తున్నట్లు గీతజానయజ్ఞం నిర్వాహకులు తెలిపారు. ఉపన్యాసాలుగా శ్రేయానంద మాతాజీ అన్నమయ్య జిల్లా నుంచి రానున్నారని తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో పాల్గొని గీతామృతాన్ని ఆస్వాదించాలని వారు తెలిపారు.

రైతులు జాగ్రత్తలు పాటించండి- జిల్లా ఉద్యాన అధికారి

విశాలాంధ్ర-ఆగళి: మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని,మిరప పంటలు వేసిన రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని రావుడి గ్రామంలోని పలు రైతుల పోలాల్లో పంటలను అయన పరిశీలించారు. ఈ మూడు రోజులు భారీ వర్షాలకు పంటలు దెబ్బతినకుండా జాగ్రత్తలు వహించాలని రైతులకు తెలియజేసారు. మిరప పంట కోత దశలో ఉన్నట్లయితే పంటను కోయరాదన్నారు. పంటను కోసి ఆరు బయట ఎండకు అరబెట్టకుండ ఈ మూడు రోజులు తడవకుండా జాగ్రత్త తీసుకోవాలని, పంటకు ఆకు మచ్చ కాయకుళ్లు తెగులు ఉన్నట్లయితే వెంటనే రైతులు స్కోర్ 1 మిల్లి లీటరు అంట్రికాల్ 2 గ్రాములు రెండు ఒక లీటరు నీటికి కలిపి వీటితో పాటు గమ్ కూడా కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు.పోలాల్లో నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా మురుగు నీటి సౌకర్యం కల్పించుకోవాలన్నారు.నీరు నిల్వ ఉన్నట్లయితే కాయ కుళ్లు ఆకు మచ్చ తెగులు ఆశించే అవకాశం ఎక్కువుగా ఉంటుందని ముందు జాగ్రత్తగా రైతులు తగు జాగ్రత్తలు పాటించలని కోరారు. పూలు కూరగాయ రైతులు కూడా పంటలు దెబ్బ తినకుండా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలని వివరించారు. ఈకార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ పునః ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కదిరి: అన్నా క్యాంటీన్ ల ద్వారా రైతులు పేదలకు అతి తక్కువ ధరకు నాణ్యమైన అల్పాహారం భోజనం అందించడమే కోటపై ప్రభుత్వ లక్ష్య మని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ పార్థసారధిలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్అండ్‌బి కార్యాలయం వద్ద అన్నా క్యాంటీన్ పునఃప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి 175 నియోజకవర్గల్లో అన్నా క్యాం టీన్లను పునఃప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న సమ యంలో కూడా తనవంతు సహాయంగా కదిరి ప్రాంతంలో బంగారు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతిరోజు ఉద యం రూ.5లకే 500 మందికి టిఫిన్, మధ్యాహ్నం 500 మందికి భోజనం రాత్రి 500 మందికి భోజనం నిరంతరం పేదల ఆకలి తీర్చడం జరుగుతుందన్నారు. త్వరలోనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయార్థం మరో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి హామీ నిబద్ధతతో నెరవేరుస్తున్నారన్నారు. సామాజిక పెన్షన్లు రూ.4వేలు, అంగవైకల్యం చెందిన వారికి రెట్టింపు పింఛన్, మెగా డీఎస్సీ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం అమరావతిని ఆదర్శంగా తీర్చిదిద్దడం, భోగాపురం ఎయిర్ పోర్ట్ పూర్తి చేయడమే ధ్యేయంగా కోటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.తలుపుల, గాండ్లపెంట, ఎన్‌పి కుంట మండలాలకు హంద్రీనీవా ద్వారా తాగు తాగునీరు అందించడమే తమ లక్ష్యమన్నారు. జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్, టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, డైమండ్ ఇర్ఫాన్,తెలుగు యువతఅధ్యక్షులు గంగయ్య,మహిళా నాయకురాలు పర్వీన్ భాను,సత్యవతి, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ టీచర్స్‌కు ప్రాజెక్ట్ సమావేశంలో సీడీపీవో శాంత లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు నుండి ఆరు సంవత్సరాల పిల్లలు వారి తల్లులు అభివృద్ధి గురించి అంగన్ వాడి కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన కలిగించాలని అంగన్వాడీ కార్యకర్తలకు ఆదేశించారు.మండలంలోని అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు ఉంటాయని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు.కార్యక్రమంలో సూపర్వైజర్ కమలమ్మ, అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

లాటరీలో వరించిన మద్యం దుకాణాలు

విశాలాంధ్ర-ధర్మవరం: పుట్టపర్తి జిల్లా ద్వారా లాటరీ పద్ధతిలో ధర్మవరం డివిజన్కు పదిమంది వైన్‌షాప్ నిర్వహించుటకు అనుమతి లభించిందని ఎక్సైజ్ చంద్రమణి తెలిపారు. అనంతరం వారు మాట్లా డుతూ 10 షాపులకు సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం గౌడ్, టి. రవీంద్ర రెడ్డి (కామిరెడ్డిపల్లి), ఆర్.రవికుమార్, కోళ్లమరం చంద్రశేఖర్‌రెడ్డి, బాలిరెడ్డి,ఆంజనేయులు, ప్రకాష్ రెడ్డి, జగదీష్ కైవసం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఐదు దుకాణాలు దక్కించుకున్న అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షుడు సంధిరెడ్డి శ్రీనివాసులు మద్యం దుకాణాల లాటరీలో బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షుడు సంధిరెడ్డి శ్రీనివాసులు పంట పండింది. ఆయన ఏకంగా ఐదు దుకాణాలను దక్కించుకున్నారు. సోమవారం పుట్టపర్తిలో కలెక్టర్ చేతన్ ఆధ్వర్యంలో లాటరీ తీయగా ధర్మవరం మున్సిపాలిటీలో ఒకటవ, నాలుగవ దుకాణాలు, ధర్మవరం రూరల్ లో 12వ దుకాణం,ముదిగుబ్బ మండలంలో 19వ దుకాణం, బత్తలపల్లి మండలంలో 14వ నెంబర్ దుకాణాలకు ఆయనకే దక్కాయి. ఒక్కరికే ఐదు దుకాణాలు దక్కడం గమనార్హం. ఈ సందర్భంగా శ్రీనివాసులకు శుభాకాంక్షలు కూడా తెలియజేశారు.

మానవ సేవా కార్యక్రమాలు దైవ సేవతో సమానం

విశాలాంధ్ర-ధర్మవరం: మెడికల్ క్యాంపు, అన్నదాన కార్యక్రమాలు దైవ సేవతో సమానమని సుబ్బదాసు సత్రంలోని భగవాన్ శ్రీసత్య సాయి సేవాసమితి-2 నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా ప్రతినెల 24న నారాయణసేవ (అన్నదానం), ప్రతి గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పాలు, బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ, ప్రతినెలా 19న మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. 24న అన్నదానంతో పాటు మెడికల్ క్యాంపు కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.తొలుత బాబా చిత్రపటాన్ని పట్టణంలోని పలు వీధుల గుండా ఊరేగింపు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సేవలో ప్రతిభ ఘన పరిచిన వారికి ప్రశంసా పత్రాలు కూడా పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. పుట్టపర్తి నుండి రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులు సత్యనారాయణమూర్తి తో పాటు అనేకమంది భక్తాదులు ఈ కార్యక్రమములో పాల్గొని, వారి ప్రసంగాలను తెలియజేసారని తెలిపారు. అదేవిధంగా పుట్టపర్తి సాయిబాబా ప్రసాదం కూడా పంపిణీ చేయబడుతుందని తెలిపారు.

ప్రారంభమైన ఉరుసు మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: కొత్తపేట రైల్వే స్టేషన్ ఎదురుగా గల అజీమ్-అల్ సుల్తాన్ మైనారిటీ చారిటీ ట్రస్ట్ 46వ ఉరుసు మహోత్సవవేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభించడం జరిగిందని అధ్యక్షులు నాసిర్ అహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉరుసు వేడుకలు ఈనెల 14నుండి 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. గంధంతో ఈ వేడుకలు ప్రారంభించామని తెలిపారు. తెల్లవారు జామున 3 గంటలకు పూల చాందినీతో పకీరు వాళ్ల యొక్క మేళ తాళాలతో మెరువని చేపట్టారు. దత్త శివ, చాంద్ భాషా, షేక్షావలి సన్స్, చిరాకు ఉద్దీన్, కొండా శ్రీనివాసులు, సయ్యద్ దాదా పీర్, రోషన్, సయ్యద్ మునుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 15న ఉరుసు, 16న జిహారత్ తో వేడుకలు ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ, మహమ్మదీయ సోదరీ సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీపద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీక్రిష్ణదేవరాయ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో పట్టణంలోని శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థినీలు విశేష ప్రతిభను ఘన పరచడం తోపాటు పట్టణ ప్రధమ రావడం జరిగిందని ప్రిన్సిపాల్ మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం అత్యధిక మార్కులే కాక ఓవరాల్ రిజల్ట్ ను ఏ కోణంలో విశ్లేషించిన మా పద్మావతి డిగ్రీ కళాశాల ప్రతిభ పాటవాలు సాక్షాత్తు రయ్యాయని తెలిపారు.. బీఎస్సీ (హానరస్) ఆర్. వైష్ణవి 95 శాతం, పి .మమతా 92 శాతం, పి.. దరిని 90 శాతం, బీకాం హానర్స్ గ్రూపులో ఎం. జ్యోతి 88శాతం, కే. విజయదుర్గ 87 శాతము, సి. అనూష 86 శాతము, ఎం. మానస 86 శాతము, వై. యుగలక్ష్మి 85 శాతం, బీబీఏ హానర్స్ గ్రూపులో ఎస్.. యాస్మిన్ 83 శాతం, కె. అయిషా బాను 79 శాతము, ఎం. కళ్యాణి 77 శాతము, డి. హిమబిందు 76 శాతము పట్టణ ప్రధమ సాధించడం జరిగిందని తెలిపారు. తదుపరి ప్రతిపకర పరిచిన విద్యార్థినీలకు కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున తో పాటు కరస్పాండెంట్ సాయి, డైరెక్టర్ జగదీష్,, తోటి విద్యార్థినీలు,, అధ్యాపక, బోధ నేతర బృందం అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయానికి కృషిచేసిన అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి: ప్రభుత్వ నిబంధనల మేరకే జిల్లాలోని 87 మద్యం షాపుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. సోమవారం పుట్టపర్తి సాయి ఆరామం ఫంక్షన్ హాల్‌లో జరిగిన మద్యం టెండర్ల కు సంబంధించి ఓపెన్ లాటరీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్,జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొన్ని మద్యం దుకాణాలకు కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ వేరువేరుగా లాటరీ తీశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, ఏఎస్ పి ఆర్ల శ్రీనివాసులు, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గోవిందనాయక్,ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ నరసింహులు,పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ లాటరీ ప్రక్రియలో పాల్గొనేందుకు దరఖాస్తుదారుడికి ఎంట్రీ పాసులు ఇవ్వడం జరిగిందని, ఈ ప్రక్రియ కొరకు రెండు కౌంటర్లను ఏర్పాటు చేశామని ఉదయం 7 గంటల నుండి ఓపెన్ లాటరీ ప్రక్రియ ప్రారంభమైనట్లు కలెక్టర్ తెలిపారు. దాదాపుగా 1518 దరఖాస్తులు ఎక్సైజ్ శాఖ ద్వారా స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుదారుల అందరి సమక్షంలో లాటరీ రూపంలో ఎంపిక ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందనికలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 8 ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 87 దుకాణాలకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ఈనెల 11 వరకు ఆన్లైన్ ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఒక్కొక్క షాపుకు ఒక్కొక్క విజయంతమైన అభ్యర్థిని,ఇద్దరు రిజర్వ్ అభ్యర్థులను లాటరీ ద్వారా నిర్ణయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈలాటరీలో షాపులు పొందిన వ్యక్తులు తమ మొదటి ఏడాది లైసెన్సు ఫీజు మొత్తంలో 1/6 వంతు భాగం మొత్తాన్ని 48 గంటల్లోగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. చెల్లింపుల కొరకు ప్రత్యేకంగా బ్యాంకర్ల సహకారంతో ఇదే ప్రాంగణంలో ఎంపికైన వ్యక్తులు చలానాలను చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. నేడు జరుగుతున్న ఈ ప్రక్రియ మొత్తం వీడియోగ్రఫీ చేయడం జరిగిందని ఈనెల 16 నుండి మద్యం అమ్మకాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, HINDUPURAM

0.S. 1/2015

Between:-

1.Smt.L.Jamilakhanam and 4 others --Plaintiffs

AND

1. Ateequrrehaman and 7 others ---Defendants

Notice to defendants No 1 and 2

1.Ateequrrehaman,,S/o. Late Ubedulla Khan, 40 years, Business, D.No. 19-2-75/10/A, N.S. Kunta, Jahanumma, Hyderabad-53 Now residing at Lepakshi Village and Mandal, Sri Sathya Sai Dist.

2.Shamshadkhanam, W/o. Late Latheef Khan, 50 years,House wife, Lepakshi Village and Mandal.

The Plaintiffs filed the above suit for partition of the suit schedule properties against you No-1 and 2 and others on the file of Senior Civil Judge court, Hindupur, the same is posted to 01-11-2024 for your appearance in person or through an advocate. If you failed to appear on that day, you will be set ex-parte and the matter will be decided in your absence.

By the order of court

A.ASWARTHANARAYANA REDDY
T.Md. IMDAD
ADVOCATE FOR PLAINTIFFS
HINDUPUR.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, HINDUPURAM

O.P. 83/2023

Between:-

K.V. Sreenivasulu --- Petitioner

And

1.Smt. Usha Rani
2. Sri.Hari --- Respondents

Notice to the Respondent No-1

Smt. Usharani, W/o.K.V. Sreenivasulu, D/o. Shanthamma, aged about 30 years, Working in Factory, R/o. Sai Nagar, Byrapuram, Kothacheruvu, Puttaparthy Mandal, Sri Sathya Sai (Dt).

The petitioner filed the above petition against you (Respondent No-1) for granting the decree of divorce, by dissolving the marriage of the petitioner and you (respondent No-1), on the file of the Senior Civil Judge Court, Hinduparam and the same is posted to 13-11-2024 for your appearance in person or through an Advocate. If you failed to appear on that day you will be set ex- parte and the matter will be decided in your absence.

By the order of court

V.T. VENKATA REDDY
B. RATHNAMMA
Advocate for petitioner
Hindupuram.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 15, అక్టోబర్ 2024

బందోబస్తు సమీక్షించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం జెఎన్టీయు ఆడిటోరియంలో ఈరోజు మద్యం దుకాణాల టెండర్ల ఓపెన్ లాటరీ ప్రక్రియ నిర్వహించారు. ఆడిటో రియం, పరిసరాలలో ఎలాంటి ఘటనలకు తావు లేకుండా చేపట్టిన పటిష్ట బందోబస్తును జిల్లా ఎస్పీ పి.జగదీష్ సమీక్షించారు. తగు సూచనలు కూడా చేశారు. జిల్లా ఎస్పీ వెంట అనంతపురం అర్బన్, రూరల్ డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ రవికుమార్‌కు దక్కిన లిక్కర్ షాప్

విశాలాంధ్ర - అగళి: మండలానికి కేటాయించిన లిక్కర్ షాపు స్థానిక మాజీ సర్పంచ్ రవికుమార్‌కు వరించింది.జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో సోమవారం వైన్ షాపుకు సంబంధించిన టెండర్‌ను జిల్లా కలెక్టర్ చేతన్ నేతృత్వంలో లాటరీ నిర్వహించారు. లాటరిలో అగళి మాజీ సర్పంచ్ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రవికుమార్ కు అదృష్టం వరించింది, రవికుమార్‌కు అగళి మండలం వైన్ షాప్ దక్కడంతో మండల దేశం నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. వారం రోజులపాటు లిక్కర్ షాప్ లకు సంబందించి దరఖాస్తులను స్వీకరించగా మండలం నుంచి 16 మంది వైన్ షాప్ కోసం దరఖాస్తు చేసుకొన్నారు. ఇందులో అత్యధికంగా వైసీపీ నాయకులు దరఖాస్తు చేసుకొన్నారు. టీడీపీ నాయకులు రవికుమార్‌కు లాటరిలో వైన్‌షాప్ దక్కడం తో నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించండి

విశాలాంధ్ర-తనకల్లు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వాతావరణ విపత్తు నిర్వహణ శాఖల హెచ్చరిక మేరకు జిల్లాలో భారీ వర్షాలు పడుతాయని తెలపడంతో రైతులు తగు జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని ఏవో శ్రీహరి నాయక్ సూచించారు. వర్షం పడి పొలాల్లో నీరు నిల్వ ఉన్న చోట గట్లను కోత కోసి కాలువలను ఏర్పాటు చేసి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను వర్షాలు తగ్గిన తర్వాత ఎండలకు కొంచెం ఆరిన తర్వాత కోతలు చేపట్టాలన్నారు.

పద్మ విభూషణ్ రతన్ టాటాకు ఘననివాళి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుందుర్పి మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న విలువలబడుల్లో దివంగత పారిశ్రామికవేత్త, పద్మ విభూషణ్ రతన్ టాటాకు విద్యార్థులు సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు... విలువల కలిగిన పారిశ్రామికవేత్తగా, తన ఆదాయంలో 65 శాతాన్ని సమాజ సేవకు వెచ్చించిన గొప్ప దాతగా, జంతు ప్రేమికుడిగా, లక్షల కోట్ల వ్యాపార సామ్రాజ్యానికి అధిపతి అయినా తన జీవితాంతం నిరాడంబరంగా ఉండేవాడిని గుర్తుచేసుకున్నారు. ఉద్యోగులను తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకున్న మానవతా మూర్తిగా, పారిశ్రామికవేత్తగా సరికొత్త ఆలోచనలతో, ఆవిష్కరణలతో భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప దేశభక్తుడిగా రతన్ టాటా సేవలు ఎన్నటికీ మరువలేమని కొనియాడారు.

భారీ వర్షాలకుప్రజలను అప్రమత్తంగా చేయాలి

విశాలాంధ్ర-లేపాక్షి : అల్పపీడన ప్రభావంతో మూడు రోజుల్లో కురియనున్న భారీ వర్షాలకు ప్రజలను అప్రమత్తం చేయాలని మండలంలోని అన్ని శాఖల అధికారులు వారి వారి పంచాయతీలలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఏపిఐఎంపి ప్రాజెక్ట్ డైరెక్టర్, మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ తెలిపారు. అల్పపీడనం వలన వచ్చే భారీవర్షాలకు తీసుకోవాల్సిన ముంద జాగ్రత్తలపై సోమవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతు 14, 15, 16 తేదిల్లో భారీ వర్షాలు సంభవించవచ్చని వాతావారణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేసిందన్నారు. ఈ నేపద్యంలో దెబ్బతినే పంటలు, పొలాలు, ఇళ్లు, చెరువులు, కుంటలపై ఎప్పటిప్పుడు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండిపిఓ నరసింహామూర్తితో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-శింగనమల: పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని పశు వైద్యశాల సమీపంలో 36 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి రూ.4.50 లక్షలతో ఇంకుడు గుంతల నిర్మాణానికి. తహసిల్దార్ ఎస్ బ్రహ్మయ్య. ఎంపీడీవో నిర్మల కుమారి, ఏపీఓ శ్రీదేవి, పంచాయతీ భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కలిసి ఉంటే కలదు సుఖమని, గ్రామాలలో కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందామన్నారు, ముఖ్యంగా సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, ఇంకుడు గుంతలకు ప్రాముఖ్యత నివ్వాలని, అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళదాం అన్నారు. కార్యదర్శి లీలారాణి. వీఆర్వో తాతయ్య. వైస్ ఎంపీపీ విజయ. ఇంజనీరింగ్ అసిస్టెంట్ జయశ్రీ. అనిల్. టిడిపి నాయకులు సి వెంకటేశు. చిన్న నాగ ముని. మాసుల చంద్రమోహన్. బోయ సత్యనారాయణ. ఎం ఆదినారాయణ. భాష. బండి వెంకటనారాయణ. శంకర్ నారాయణ. జడేజా. సత్యనారాయణ. ఆదినారాయణ, శివపురం ఎర్రిస్వామి, మహేష్ యాదవ్, షేక్షావలి, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పరిష్కారం చూపించాలి

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డివిఎం ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 253 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా సకాలంలో అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-గోరంట్ల: మూడు రోజులు భారీ వర్షాలు నమోదైన కారణంగా మండల వ్యాప్తంగా ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా మండల అధికారులు సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించి అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి మరియు మండల ప్రత్యేక అధికారిని సమత సూచించారు, సోమవారం పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనం లో మండల స్థాయి అధికారులందరికి సైక్లోన్ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలంలో ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు పునరావస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు వంటలతో పాటు వాగులు వంకలు చెరువుల వద్ద ఎవరు వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. ఇప్పటికే నిండిన చెరువుల వద్ద ఇరిగేషన్ అధికారులు అప్పుడప్పుడు పర్యటించి ఎలాంటి గండి పడకుండా చెరువు కట్టలు కోతలకు గురికాకుండా చూడాలన్నారు, ఈ సమావేశం లో ఎంపీడీఓ పి. నరేంద్ర కుమార్ , తాహసిల్దార్ మారుతి, పంచాయతీ ఇఓ ఆర్ డి శివన్న, గోరంట్ల డాక్టర్ కళ్యాణ శృతి, కొండాపురం డాక్టర్ మాధవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మోహన్,పంచాయతీ రాజ్ ఏఈ వర ప్రసాద్, హౌసింగ్ ఏఈ గణేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి, ట్రాన్స్కో ఏ ఈ బాలకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతికి బాటలు వేస్తాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కొత్త చెరువు: పల్లెల అభివృద్ధికి బాటలు వేస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కొత్తచెరువు మండల కేంద్రంలో జడివానలోనే తడుస్తూ ఎమ్మెల్యే పల్లె సింధూరతో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. వర్షం కురుస్తున్న లెక్క చేయక అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. మండలంలోని అన్ని గ్రామాలకు కలిపి రూ.3.30 కోట్లతో మంజూరైన అభివృద్ధి నిర్మాణ పనులకు కొత్త చెరువు మండల కేంద్రంలో, లోచర్ల పంచాయతీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 4500 కోట్లతో గ్రామాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం బాటలు వేస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో రోడ్లు త్రాగునీరు, పారిశుద్ధ్యం వీధిలైట్లు ఏర్పాటు చేసి పలు అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని ఆమె వెల్లడించారు. ఇక గ్రామాల్లో ప్రగతి పుంజుకుంటుందని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, శివ ప్రసాద్, కాంటాక్ట్ లక్ష్మీనారాయణ, నాగేంద్ర, వెంకటేష్, సుధాకర్, సురేష్, నాయుడు, తాహసిల్దార్ నీలకంత రెడ్డి, ఎంపీడీవో నటరాజు, మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి జేఈ నాగరాజు పాల్గొన్నారు.

వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండి : ఆర్డీవో

విశాలాంధ్ర-ఉరవకొండ: జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు వివిధ ప్రభుత్వ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి అన్ని ప్రభుత్వ శాఖ అధికారులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో 16వ తేదీ వరకు భారీ వర్షపాతం కురిసే అవ కాశమున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో మండల స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఆయా మండల స్థాయిలో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు వారి శాఖల పరిధిలో ముందు జాగ్రత్త చర్యలను తీసుకో వాలన్నారు. పశువులకు సంబంధించి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా పశు సంవర్ధక శాఖ అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టాన్నారు. వర్షాలు వల్ల కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్లలో ఎవరు ఉండకుండా చూడాలని, వర్షాలు వస్తు న్నాయని ప్రజలకు తెలియజేయాలన్నారు. విద్యుత్ పోల్స్ పడిపోతే వెంటనే వాటిని పునరుద్ధరించేందుకు సిద్ధంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వర్షాలు నేపథ్యంలో మండల స్థాయిలో పూడికతీత చేపట్టేం దుకు జెసిబిలను సిద్ధంగా ఉంచాలన్నారు. భారీ వర్షం కురిస్తే పలు ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుందని, సమస్యలు పరిష్కరించేందుకు, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. రిజర్వాయర్‌లను, కాలువలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, మైనర్ ఇరిగేషన్, హెచ్ఎల్సి, హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు, రెడ్ క్రాస్, పోలీస్, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

ప్రారంభమైన అజీమ్-ఆల్ సుల్తాన్ మైనారిటీ చారిటీ ట్రస్ట్ ఉరుసు మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేట రైల్వే స్టేషన్ ఎదురుగా గల అజీమ్-అల్ సుల్తాన్ మైనారిటీ చారిటీ ట్రస్ట్ 46వ ఉరుసు మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభించడం జరిగిందని అధ్యక్షులు నాసిర్ అహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉరుసు వేడుకలు ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు మూడు రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు దర్గాలోని సమాధికి ప్రత్యేక పూజలు జరిగాయని తెలిపారు. తదుపరి గంధముతో ఈ వేడుకలు ప్రారంభించామని తెలిపారు.

తెల్లవారుజామున 3 గంటలకు పూల చాందినీ తో పకీరు వాళ్ల యొక్క మేళ తాళాలతో మెరువని చేయడం జరిగిందని, తదుపరి తెల్లవారుజామున 5 గంటలకు ఆస్థానం చేరి నిషా నీపై గంధం ఎక్కించడం జరిగిందని తెలిపారు. ఈ వేడుకలు లేట్ షేక్ అబ్దుల్ నజీమ్ భాష ఆధ్వర్యంలో నిర్వహిస్తూ విరాళాలు ఇచ్చిన దత్త శివ, చాంద్ భాషా, షేక్షావలి సన్స్, చిరాకు ఉద్దీన్, కొండా శ్రీనివాసులు, సయ్యద్ దాదా పీర్, రోషన్, సయ్యద్ మునుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 15న ఉరుసు, 16న జిహారత్ తో వేడుకలు ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ, మహమ్మదీయ సోదరీ సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గీత జ్ఞాన యజ్ఞం ప్రవచనాలు : నిర్వాహకులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని కళాజ్యోతిలో ఈనెల 17 నుండి 23 వరకు సాయంత్రం 6:30 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీ భగవద్గీత మూడవ అధ్యాయం కర్మయోగం ప్రవచనాలు, పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఈనెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 10:30 నుండి 11:30 గంటల వరకు శివాపరాధ క్షమాపణ స్తోత్రంపై ప్రవచనాలు నిర్వహిస్తున్నట్లు గీత జాన యజ్ఞం నిర్వాహకులు తెలిపారు. ఉపన్యాసాలుగా శ్రేయానంద మాతాజీ అన్నమయ్య జిల్లా నుంచి రానున్నారని తెలిపారు. గీతామృతాన్ని ఆస్వాదించాలని తెలిపారు.

కూటమి ప్రభుత్వం రాకతో గ్రామాలకు మళ్లీ కళ

విశాలాంధ్ర-కనగానపల్లి: గత ప్రభుత్వ హయాంలో నిర్జీవంగా మారిన గ్రామాలకు పండుగ తీసుకొచ్చిన ఘనత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు దక్కుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా కనగానపల్లి మండలం దాదులూరు పంచాయతీలో హంద్రీనీవా ద్వారా చెరువులకు వస్తున్న కృష్ణాజలాలకు గంగ పూజ చేసిన అనంతరం రూ.41లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు పండుగ వాతావరణంలో సోమవారం భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత వంద రోజుల్లోనే 2024-2025 సంవత్సరానికి 13,326 గ్రామసభలు నిర్వహించి, రూ.4500కోట్ల అంచనాలతో 30వేల పనులకు భూమిపూజలు చేసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో నెట్టెం వెంకటేశులు, కన్వీనర్ యాతం పోతులయ్య, దామోదర్, అంకె రామకృష్ణ, ముకుంద నాయుడు, అనిత, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని నూతనంగా మంజూరైన సిసి రోడ్లకు సోమవారం ఎంఎల్ఏ కాలువ శ్రీనివాసులు భూమి పూజ చేశారు. సోమలాపురం, హొసగుడ్డం, నాగలాపురం గ్రామాలలో భూమి పూజ చేశారు. గ్రామంలోని టిడిపి నాయకులు ఎంఎల్ఏ కు శాలువా కప్పి పూలమాల వేసి గౌరవించారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, నగ ల్లి రాజు, మోహనరెడ్డీ, దోడగట్ట రమంజినీ, ఎంపిటిసి గంగాధర, ఓబులాపురం తిప్పేస్వామి, మహేష్, సివప్ప, నాగలాపురం గోవిందా, మల్లికేతి మరి స్వామి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామిడి: పామిడి మండలంలో సోమవారం పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు సోమవారం ఎంపిడిఓ తేజోష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా అనుంపల్లి, దిబ్బసానిపల్లి, నీలూరు, పాళ్యం, రామగిరి, రామరాజుపల్లి గ్రామముల నందు 80లక్షల విలువైన వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ చేయడం జరిగినది. ఈసందర్భంగా మండల టీడీపీ సమన్వయకర్త ఆర్ ఆర్ రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈకార్యక్రమం గ్రామీణ ప్రగతికి నాంది అన్నారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, డిఇ. మురళీధర్, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి బిజెపి జనసేన నాయకులతోపాటు స్థానిక నాయకులు పాల్గొనడం జరిగినది.

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ముందడుగు వేసిందని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు. సోమవారం హంపాపురం, ఎం.బండమీద పల్లి గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజలు చేశారు. గ్రామాల్లో సిసి రోడ్లు, మురుగు కాలువలతోపాటు పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డి ఆనంద్, ఏపీఓ సావిత్రి, ఈసీ మురళీ, హంపాపురం ఎంపీటీసీ మోదుపల్లి రవి కుమార్, సర్పంచ్ లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శులు ఉమాదేవి, దివాకర్, టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు, హజరా, ఫీల్డ్ అసిస్టెంట్లు సుధాకర్ నంబూరి మధు, నాయకులు పొలిపి నరేష్, నంబూరి నాగరాజు, ప్రతాప్, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- పుట్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అక్టోబర్ 14వ నుంచి 21వ తేదీ వరకు పల్లె పండుగ కార్యక్రమం జరపాలని నిర్ణయించగా అందులో భాగంగా పుట్లూరు మండల పరిధిలోని కడవకల్లు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించి ఉపాధి హామీ పథకం ద్వారా సిసి రోడ్డు ఏర్పాట్లకు ఎంపీడీవో అలివేలమ్మ చేతుల మీదగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ప్రవీణ్ కుమార్, ఏపీవో చెన్నకేశవులు సచివాలయ సిబ్బంది ఉపాధి సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల పరిధిలోని చేనేపల్లి గ్రామం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె పండుగ వారోత్సవాలు కూటమి సభ్యుల మధ్య నిర్వహించారు. నేపథ్యంలో ఎంపీడీవో రమణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సిమెంట్ రోడ్లు మంజూరైన సందర్భంగా సోమవారం భూమి పూజ చేశారు. ఈ క్రమంలో ఒక్కొక్క గ్రామపంచాయతీకి 20 లక్షల రూపాయలు చొప్పున ప్రభుత్వం నుండి మంజూరైన సందర్భంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. మండల కన్వీనర్ రంగారెడ్డి, జడ్పిటిసి అనూష, ఎంపీటీసీ నాగమణి, సర్పంచ్ సంధ్య, నందీష్, జనసేన మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్, రమణ, ఏపీవో అప్పలస్వామి నాయుడు , కార్యదర్శి రాముల నాయక్, కూటమి నాయకులు కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - అగళి: గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని కోడిపల్లి సర్పంచ్ నరసింహామూర్తి, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు

కేఎన్ రమేష్ పేర్కొన్నారు. మండలంలోని కోడిపల్లి సచివాలయం లో సోమవారం పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలను స్థానిక సర్పంచ్ నరసింహామూర్తి అధ్యక్షతన అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో భాగంగా పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ సభల్లో ఆమోదించిన అభివృద్ధి పనులకు సంబంధించిన పనులు సోమవారం ప్రారంభించారు. ఎంపీడీవో యాదవేంద్ర, ఏపీవో శివన్న, ఈ ఓ ఆర్ డి పద్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అభిజిత్,స్థానిక సర్పంచ్ నరసింహామూర్తి, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షుడు కే యన్ రమేష్,మాజీ ఎంపీటీసీ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలో సోమవారం పల్లె పండగ కార్యక్రమం ప్రత్యేక అధికారి తిప్పేస్వామి ప్రారంభించారు. మండలంలోని సిద్ధరాంపురం, కురవల్లి, ఉంతకల్లు గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆ గ్రామానికి మంజూరైన సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు, రైతులకు ఉపయోగపడే పనులు చేసేందుకే పల్లె పండుగ కార్యక్రమం ప్రభుత్వం నిర్ణయించిందని ప్రత్యేక అధికారి తిప్పే స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. గ్రామాలు అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ పిఆర్డి దాస్, పి ఆర్ జె ఈ జగదీష్, సర్పంచులు ఆంజనేయులు, ముక్కన్నా, టిడిపి నాయకులు మల్లన్న, దిలీప్, ప్రేమనాథ్, సప్తగిరి సత్యనారాయణ, ప్రభయ్య స్వామి, తిప్పే స్వామి, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ యందు సోమవారం పల్లె పండుగ కార్యక్రమం సందర్భంగా సిసి రోడ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు, గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగ లలితమ్మ అధ్యక్షతన, ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సిమెంటు రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు లలితమ్మ, ఎంపీడీఓ కుల్లాయి స్వామి, పంచాయతీ రాజ్ రసూల్, పంచాయతీరాజ్ జెఈ రమణయ్య, ఏపీవో తులసి ప్రసాద్, ఈఓఆర్డి రాధాకృష్ణ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రమాదేవి, టీడీపీ నాయకులు, బొమ్మినేని శ్రీధర్ నాయుడు, జయ ప్రకాష్ గౌడ్, బాటా వెంకటేష్, బొమ్మయ్య, నారాయణ స్వామి,గొల్ల వెంకటేష్ యాదవ్, సర్పంచ్ భర్త చిన్న ఈశ్వరయ్య, గంటముక్కల రమేష్, రోగన్న గారి నాగరాజు,వై ధనుంజయ బి రమేష్,బి చంద్ర, సోదరులు గలగల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండలంలోని కరికెర, దేవరహట్టి, గుడ్డ దహళ్లి, గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సిమెంట్ రోడ్లు మంజూరైన సందర్భంగా సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ క్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ ఒక్కొక్క గ్రామపంచాయతీకి 20 లక్షల రూపాయలు చొప్పున ప్రభుత్వం నుండి మంజూరైన సందర్భంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గౌరమ్మ ఈఓఆర్డి నాగరాజు నాయక్ ఏపీవో భార్గవి, ఈసి లక్ష్మీ నాయక్, పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్, అమరేష్,ధనలక్ష్మి,, ఫీల్డ్ అసిస్టెంట్లు రజినీకాంత్, ఉమేష్, ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆత్మకూరు: మండల కేంద్రమైన ఆత్మకూరులో సోమవారం పశువుల షెడ్లు నిర్మాణానికి టిడిపి స్థానిక ప్రజాప్రతినిధులు లక్ష్మీనరసింహాస్వామి ఇతర అధికారులు పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీడీవో లక్ష్మీనరసింహ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలంలో సోమవారం పల్లె పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించే సిమెంటు రోడ్లు పనులు భూమి పూజ కార్యక్రమం చేపట్టి పనులు ప్రారంభించారు. ఉరవకొండ పట్టణంలో రూ.1.90 కోట్ల రూపాయలతో లత్తవరం గ్రామంలో రూ.10.40 లక్షలు లత్తవరం తండా గ్రామంలో రూ.3.80 లక్షలు రాయంపల్లి గ్రామంలో రూ.8 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి ప్రసాద్, టిడిపి పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాయంపల్లి నాగరాజు, మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందు, మోపిడి గోవిందు, వార్డు సభ్యులు రామాంజనేయులు, కౌకుంట్ల రవి వీరితో పాటు పార్టీ నాయకులు పంచాయితీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.